తెలుగు రాష్ట్రాల్లో యూజీ స్థాయిలో ఎక్కువమంది చదువుతోన్న కోర్సు ఇంజినీరింగ్. భారీగా అవకాశాలు అందించడమే ఇందుకు కారణం. బహుళ జాతి సంస్థల్లో ఆకర్షణీయ వేతనంతో ఉద్యోగానికి, మేటి విదేశీ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యకు, అత్యున్నత ప్రభుత్వ ఉద్యోగాలకూ బీటెక్ బాటలు వేస్తుంది. అయితే ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగమైనా, ఉన్నత చదువులైనా ముందస్తు ప్రణాళికతో సన్నద్ధమైతేనే విజయం సొంతమవుతుంది. అందువల్ల బీటెక్ ప్రథమ సంవత్సరంలో ఉన్నప్పుడే స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని నాలుగేళ్లూ ఆచరిస్తే భవిష్యత్తుకు తిరుగుండదు. తర్వాత ఏంటి? అనే ఆలోచన రాదు.

బీటెక్ తర్వాత.. భేషైన మార్గాలెన్నో!

బీటెక్ పూర్తిచేసుకున్నవారికి ఉన్న మార్గాల్లో ముఖ్యమైనవి.. విదేశాల్లో ఎంఎస్, ఐఐటీల్లో ఎంటెక్, ఐఐఎంల్లో మేనేజ్‌మెంట్ కోర్సులు, కార్పొరేట్ కొలువులు, ప్రభుత్వ ఉద్యోగాలు. అయితే వీటిలో గమ్యం ఎటువైపో విద్యార్థులు ప్రథమ సంవత్సరంలో ఉన్నప్పుడే నిర్ణయించుకోవాలి. ఇందు కోసం నైపుణ్యాలు, బలాలు, ఆసక్తులు, అవసరాలూ... అన్నీ పరిగణనలోకి తీసుకోవాలి. బాగా ఆలోచించి సరైన నిర్ణయం తీసుకుంటే విజయం దిశగా తొలి అడుగు పడినట్లే. మేటి ఎంపికకు స్వీయ సమీక్ష అత్యున్నత ప్రామాణికం. నచ్చినమార్గాన్ని ఎంచుకున్నవారికి మెచ్చిన అవకాశాలు సొంతమవుతాయి.

ఉన్నత విద్య, ఉద్యోగం... లక్ష్యం ఏదైనప్పటికీ కమ్యూనికేషన్ స్కిల్స్ కీలకం. అందువల్ల ప్రథమ సంవత్సరంలోనే ఆంగ్లంపై, భావ వ్యక్తీకరణ మెలకువలపై దృష్టి సారించాలి. అలాగే ప్రాథమిక కాంశాలపై పట్టు పెంచుకోవడానికి తొలి ఏడాదిని సద్వినియోగం చేసుకోవాలి. క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో మెరవాలనుకునేవారు అకడమిక్స్‌తోపాటు ఆప్టిట్యూడ్‌పైనా దృష్టి సారించాలి.

విదేశీ విద్య

బీటెక్ అనంతరం విదేశాల్లో అందులోనూ ముఖ్యంగా యూఎస్‌లో ఎంఎస్ పూర్తిచేయాలనే లక్ష్యం ఉన్నవాళ్లే ఎక్కువ. విదేశాల్లో మేటి సంస్థల్లో ఉన్నత విద్యకు అకడమిక్ ప్రతిభతోపాటు జీఆర్ఈ స్కోరు కీలకం. అందువల్ల తొలి ఏడాది నుంచే సన్నద్ధతను ప్రారంభిస్తే కోర్సు పూర్తయ్యేసరికి అకడమిక్స్‌తోపాటు జీఆర్ఈలోనూ మంచి స్కోరు సాధించడం తేలికవుతుంది. లేదంటే బీటెక్ అనంతరం మరో ఏడాది ఆగాలి. ప్రసిద్ధ యూనివర్సిటీల్లో ప్రమాణాలు మెరుగ్గా ఉండటం వల్ల ప్రవేశాలూ అంతే కఠినంగా ఉంటాయని గుర్తుంచుకోవాలి. ముందస్తు ప్రణాళిక ఉంటే సమయం వృథా కాకుండా బీటెక్ పూర్తవ్వగానే విదేశాలకు వెళ్లిపోవచ్చు.

మేనేజ్‌మెంట్

ఇటీవలి కాలంలో ముఖ్యంగా ఐఐఎంల్లో చేరే బీటెక్ విద్యార్థుల సంఖ్య బాగా పెరుగుతోంది. పలు కంపెనీలు సాంకేతిక నేపథ్యంతో ఎంబీఏ చదివిన వాళ్లను ఉన్నత స్థాయి ఉద్యోగాలకు ఎంపికచేస్తున్నాయి. క్యాట్ స్కోరుతో ఐఐఎంలు, ఇతర ప్రముఖ బీ స్కూళ్లలో ప్రవేశాలు లభిస్తాయి. ఎంపికలో ఆప్టిట్యూడ్, కమ్యూనికేషన్ నైపుణ్యాలకు ప్రాధాన్యం. అందువల్ల ముందునుంచే అందుకు సరిపోయేలా సన్నద్ధం కావాలి. విదేశాల్లోనూ మేనేజ్‌మెంట్ కోర్సులు పూర్తిచేసుకోవచ్చు. కాకపోతే.. యూఎస్‌లో ప్రముఖ యూనివర్సిటీలు పని అనుభవానికి ప్రాధాన్యమిస్తున్నాయి. అందువల్ల అవకాశాలు పరిమితం. కనీసం రెండు లేదా మూడేళ్ల పని అనుభవం ఉంటే అక్కడ పేరున్న సంస్థల్లో జీమ్యాట్ స్కోరుతో అవకాశం పొందవచ్చు.

రాష్ట్ర స్థాయిలోనూ...

ఇంజినీరింగ్ పట్టభద్రులు చదువుకున్న విభాగంలో సొంత రాష్ట్రంలోనూ సేవలు అందించడానికి మార్గాలు ఉన్నాయి. వీటిలో ఎక్కువ పరీక్షలను పబ్లిక్ సర్వీస్ కమిషన్లు నిర్వహిస్తున్నాయి. మిగిలిన వాటికి ఆ శాఖల ఆధ్వర్యంలో నియామకాలుంటాయి.

- రూరల్ వాటర్ సప్లై శానిటేషన్ విభాగంలో.. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోస్టులు సివిల్ ఇంజినీరింగ్ చదివినవారితో భర్తీ చేస్తారు.
- ఐఅండ్ సీఏడీ, రోడ్స్ అండ్ బిల్డింగ్స్, గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్, ట్రైబల్ వెల్ఫేర్ తదితర విభాగాల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోస్టులకు సివిల్/ ఎలక్ట్రికల్/ మెకానికల్ బ్రాంచీల వారు దరఖాస్తు చేసుకోవచ్చు.
- మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సబార్డినేట్ సర్వీస్‌లో.. టౌన్ ప్లానింగ్ అండ్ బిల్డింగ్ ఓవర్‌సీస్ పోస్టులకు సివిల్ బ్రాంచీ చదివినవారు అర్హులు.
- అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు మెకానికల్ లేదా ఆటోమొబైల్ ఇంజినీరింగ్ బ్రాంచీలవారు పోటీపడవచ్చు.
- మెట్రోపాలిటన్ అండ్ వాటర్ సప్లై సివరేజ్ బోర్డులో మేనేజర్ (ఇంజినీరింగ్) ఉద్యోగాలకు సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ బ్రాంచీలవారు సన్నద్ధం కావచ్చు.
- ఇంజినీర్ సబార్డినేట్ సర్వీసుల్లో.. అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టులు సివిల్, మెకానికల్ అభ్యర్థులతో భర్తీ చేస్తారు.
- సివిల్ ఇంజినీర్లకు.. రోడ్లు, భవనాలు; పంచాయతీరాజ్, ప్రభుత్వ నీటిసరఫరా విభాగాల్లో ఎక్కువ అవకాశాలుంటాయి.
- ఎలక్ట్రికల్ ఇంజినీర్లకు విద్యుత్ సంస్థలు, పంపిణీ బోర్డుల్లో అవకాశాలు లభిస్తాయి.
- సీఎస్ఈ, ఐటీ బ్రాంచీలవాళ్లు ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఐటీ ఆఫీసర్ ఉద్యోగాలు పొందవచ్చు.
- బోధన రంగంలో ఆసక్తి ఉన్నవారు బీటెక్ అర్హతతో పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్ ఉద్యోగానికి పోటీపడవచ్చు.

ఇవేకాకుండా ఏదైనా డిగ్రీ అర్హతతో నిర్వహిస్తోన్న జనరల్ ఉద్యోగాలైన.. సివిల్ సర్వీసెస్, ఆర్ఆర్‌బీ నాన్‌టెక్నికల్, ఎస్ఎస్‌సీ సీజీఎల్, ఐబీపీఎస్ పీవో, క్లరికల్; సీడీఎస్ఈ, ఏఎఫ్‌క్యాట్, సీఏపీఎఫ్, గ్రూప్-1, గ్రూప్-2, ఎస్సై, కానిస్టేబుల్, వీఆర్వో, పంచాయతీ సెక్రెటరీ.. తదితర పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు.

లక్ష్యంపై స్పష్టత ఏర్పరచుకుని మొదటి నుంచీ సరైన ప్రణాళిక రూపొందించుకుని, క్రమశిక్షణతో దాన్ని ఆచరిస్తే బీటెక్ పూర్తికాగానే కోరుకున్న దిశలో ప్రయాణం ప్రారంభించవచ్చు. లేదంటే.. తర్వాత ఏంటి? అనే ఆలోచనతో కాలయాపనతోపాటు, తీవ్రమైన పోటీ ఎదుర్కోక తప్పదు.

భద్రమైన జీవితానికి..

ఒడుదొడుకులు లేని, భద్రమైన కెరియర్‌కు ప్రాధాన్యమిచ్చేవారి సంఖ్యా పెరుగుతోంది. ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీపడేవారిలో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు ఎక్కువగా ఉంటున్నారు. యూపీఎస్‌సీ, ఎస్ఎస్‌సీ, ఐబీపీఎస్, ఆర్ఆర్‌బీ ఆశావహుల్లోనూ సింహభాగం వీళ్లే. బీటెక్ తర్వాత ప్రభుత్వ ఉద్యోగాలెన్నో ఉన్నాయి. ఇంజినీరింగ్ అర్హతతోనే ఉన్న కొలువులూ తక్కువేమీ కాదు. అందువల్ల చదువుకున్న ఇంజినీరింగ్ బ్రాంచీపై పట్టు సాధిస్తే అది ఉద్యోగానికీ, ఉన్నత విద్య(ఎంటెక్)కూ ఉపయోగం.

- **యూపీఎస్‌సీ:** ఇంజినీరింగ్ విభాగంలోనే ప్రభుత్వ ఉద్యోగం చేయాలనుకునే బీటెక్ విద్యార్థులకు.. యూపీఎస్‌సీ ఏటా నిర్వహించే ఇంజినీరింగ్ సర్వీసెస్ పరీక్ష అత్యుత్తమమైనది. ఎంపికైనవాళ్లు కేంద్ర ప్రభుత్వ ఇంజినీరింగ్ విభాగాల్లో రాణించవచ్చు. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలి కమ్యూనికేషన్ విభాగాల్లో పరీక్షలు నిర్వహిస్తారు. దాదాపు సివిల్ సర్వెంట్లకు ఉన్న ప్రాధాన్యం ఐఈఎస్‌తో ఎంపికైన ఇంజినీర్లకు ఉంటుంది. ఇంజినీరింగ్ అన్ని బ్రాంచీల విద్యార్థులూ పరీక్ష రాసుకోవచ్చు.
- **ఎస్ఎస్‌సీ:** కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ బ్రాంచీల్లో జూనియర్ ఇంజినీర్ పోస్టులను స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) నిర్వహించే జేఈ పరీక్షతో భర్తీ చేస్తారు. ఈ పోస్టులకు డిప్లొమా విద్యార్హత సరిపోతుంది. అయితే ఇంజినీరింగ్ నేపథ్యంతో రాణించడానికి అవకాశాలు ఉన్నాయి. దాదాపు ఏటా ఈ ప్రకటన వెలువడుతోంది.
- **ఆర్ఆర్‌బీ:** రైల్వేల్లో జూనియర్ ఇంజినీర్ పోస్టులకు బీటెక్ పూర్తిచేసుకున్నవారు పోటీ పడవచ్చు. మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగాల్లో ఎక్కువ అవకాశాలు లభిస్తాయి. రెండు మూడేళ్లకు ఒకసారి ప్రకటన ఆశించవచ్చు.
- **రక్షణ రంగం:** యూపీఎస్‌సీ నిర్వహిస్తోన్న కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్ ఎగ్జామినేషన్ (సీడీఎస్ఈ)లో నేవీ విభాగంలోని ఖాళీలకు బీటెక్ చదివినవారే అర్హులు. ఆర్మీలో.. టెక్నికల్ గ్రాడ్యుయేట్ కోర్సు (టీజీసీ) ఇంజినీర్స్, షార్ట్ సర్వీస్ కమిషన్ టెక్నికల్ పోస్టులకు నిర్దేశిత బ్రాంచీల్లో బీటెక్ పూర్తిచేసుకున్నవారు పోడిపడవచ్చు. ఎయిర్ ఫోర్స్‌లో ఏఎఫ్‌క్యాట్‌తో గ్రౌండ్ డ్యూటీ టెక్నికల్ బ్రాంచ్ ఉద్యోగాలకు మెకానికల్, ఎలక్ట్రికల్ బ్రాంచీలవారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇవన్నీ అత్యున్నత స్థాయి కొలువులే.
- **పీఎస్‌యూలు:** గేట్ స్కోర్‌తో పబ్లిక్ సెక్టార్ యూనిట్ (పీఎస్‌యూ)లు ఉద్యోగంలోకి తీసుకుంటున్నాయి. మహారత్న, నవరత్న, మినీరత్నల్లో అవకాశాలు లభిస్తున్నాయి. ఇలా సుమారు 50 సంస్థల్లో మేటి కొలువులకు గేట్ స్కోరే ప్రామాణికం. సంస్థను బట్టి వార్షిక వేతనం రూ.6 లక్షల నుంచి రూ.18 లక్షల వరకు అందుకోవచ్చు. ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) సైంటిస్ట్ ఇంజినీర్ పోస్టులనూ గేట్ స్కోరుతోనే భర్తీ చేస్తుంది. అందువల్ల ఇంజినీరింగ్ డొమైన్ ఉద్యోగాలు ఆశించేవారు బీటెక్ ప్రథమ సంవత్సరం నుంచే గేట్‌పై దృష్టిసారించాలి. ఈ పరీక్ష ఉన్నత విద్యకు, అత్యున్నత ఉద్యోగాలకూ దారిచూపుతుంది.

బోధన- పరిశోధన

అత్యున్నత సాంకేతిక నైపుణ్యం/పరిజ్ఞానం పొందాలని ఆశించే బీటెక్ విద్యార్థులు ఎంటెక్‌లో చేరడం మేలు. ఇంటిగ్రేటెడ్ విధానంలో ఎంటెక్+పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశానికి ప్రాధాన్యం ఇవ్వవచ్చు. బోధన, పరిశోధన రంగాల్లో రాణించడానికి ఈ చదువులు దోహద పడతాయి. ఈ విధానంలో చేరినవారికి ఏడాది సమయమూ ఆదా అవుతుంది. గేట్ స్కోరుతో ఐఐటీలు, ఎన్ఐటీలు, యూనివర్సిటీ క్యాంపస్ కాలేజీలు, ప్రముఖ ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఇంజినీరింగ్ పీజీ కోర్సులు పూర్తిచేసుకోవచ్చు. ఈ పరీక్షలో అర్హత సాధించినవారు ఎంటెక్‌లో రెండేళ్లపాటు ప్రతి నెలా రూ.12,400 స్టైపెండ్ పొందవచ్చు. గేట్‌లో అవకాశం రానివాళ్లు పీజీఈసెట్ ద్వారా రాష్ట్రస్థాయి ఇంజినీరింగ్ కాలేజీల్లో చేరొచ్చు. అయితే ఎంటెక్ మేటి సంస్థల్లోనే చదవడానికి ప్రయత్నించాలి. ఇలా చేస్తేనే పీజీకి విలువ పెరుగుతుంది. విద్యార్హత పెంచుకోవడానికే ఎంటెక్ చదివితే ప్రయోజనం ఉండదు.

త్వరలో నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

పఐఈఎస్ఎల్‌లో ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్‌లు

న్యూదిల్లీలోని ఏఐ ఇంజినీరింగ్ సర్వీస్ లిమిటెడ్ (ఏఐఈఎస్ఎల్)... 21 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఎగ్జిక్యూటివ్ ఫైనాన్స్- సీనియర్ లెవెల్/ లెవెల్-2: 05
- ఎగ్జిక్యూటివ్ ఫైనాన్స్: 04
- జూనియర్ ఎగ్జిక్యూటివ్ ఫైనాన్స్: 07
- అసిస్టెంట్ మేనేజర్ ఫైనాన్స్: 05

అర్హత: సీఏ, ఐసీడబ్ల్యూఏ, ఎంబీఏతో పాటు పని అనుభవం.
ఎంపిక: ఇంటర్వ్యూ, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్, ఏఐ ఇంజినీరింగ్ సర్వీస్ లిమిటెడ్, రెండో ఫ్లోర్, సీఆర్ఏ బిల్డింగ్, సఫ్దర్‌జంగ్ ఎయిర్‌పోర్ట్ కాంప్లెక్స్, అరబిందో మార్గ్, న్యూదిల్లీ' చిరునామాకు పంపాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 28-11-2023.
వెబ్‌సైట్: https://www.aiesl.in/

ఐఐటీ గాంధీనగర్‌లో నాన్ టీచింగ్ ఖాళీలు

గాంధీనగర్‌లోని ఐఐటీ.. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన 17 నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- లైబ్రేరియన్: 01
- డిప్యూటీ లైబ్రేరియన్: 02
- అసిస్టెంట్ లైబ్రేరియన్: 01
- సూపరింటెండెంట్ ఇంజినీర్: 01
- మెడికల్ ఆఫీసర్: 01
- అసిస్టెంట్ ఇంజినీర్ (సివిల్/ ఎలక్ట్రికల్): 01
- జూనియర్ టెక్నికల్ సూపరింటెండెంట్: 01
- సీనియర్ లైబ్రరీ ఇన్ఫర్మేషన్ అసిస్టెంట్: 01
- అసిస్టెంట్ స్టాఫ్ నర్స్: 01
- జూనియర్ ల్యాబొరేటరీ అసిస్టెంట్: 07

అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్, డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీతో పాటు పని అనుభవం.
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 30-11-2023.
వెబ్‌సైట్: https://iitgn.ac.in

అప్రెంటిస్‌షిప్

రైల్వేలో 1,697 యాక్ట్ అప్రెంటిస్‌లు

ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం ప్రయాగ్‌రాజ్‌లోని రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్ (ఆర్ఆర్‌సీ)- నార్త్ సెంట్రల్ రైల్వే ఈసీఆర్ పరిధిలోని డివిజన్/ వర్క్‌షాపుల్లో 1697 యాక్ట్ అప్రెంటిస్ శిక్షణ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది.
డివిజన్/ వర్క్‌షాప్: ప్రయాగ్‌రాజ్, ఝాన్సీ, ఆగ్రా డివిజన్‌లు.
అర్హత: పదో తరగతితో పాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ.
ట్రేడ్‌లు: ఫిట్టర్, వెల్డర్, మెషినిస్ట్, కార్పెంటర్, ఎలక్ట్రీషియన్, పెయింటర్, మెకానిక్, వైర్‌మ్యాన్, బ్లాక్ స్మిత్, ప్లంబర్, డ్రాట్స్‌మన్, స్టెనోగ్రాఫర్ తదితరాలు.
వయసు: 14.12.2023 నాటికి 15 నుంచి 24 సంవత్సరాల మధ్య ఉండాలి.
ఎంపిక: మెట్రిక్యులేషన్, ఐటీఐ మార్కులు, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.100. **ఆన్‌లైన్ దరఖాస్తుకు గడువు:** 14.12.2023
వెబ్‌సైట్: www.rrcpryj.org/index.php

వర్క్ ఫ్రమ్ హోమ్

స్టాక్‌మార్కెట్ రిసెర్చ్
సంస్థ: ట్రేడింగ్ శాల
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: నవంబరు 23
అర్హతలు: అకౌంటింగ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, రిసెర్చ్ అండ్ అనలిటిక్స్ నైపుణ్యాలు
internshala.com/i/68c351

సీ++ డెవలప్‌మెంట్
సంస్థ: అఖిలేష్ గోగికర్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: నవంబరు 23
అర్హతలు: సీ++ ప్రోగ్రామింగ్, డార్ట్, ఫ్లైతాన్ నైపుణ్యాలు
internshala.com/i/fbb75c

సేల్స్
సంస్థ: అగ్నిహోత్రి సెక్యూరిటీస్
స్టైపెండ్: నెలకు రూ.4,500
దరఖాస్తు గడువు: నవంబరు 21
అర్హతలు: సేల్స్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/35a3ea

వీడియో ఎడిటింగ్
సంస్థ: కోడింగ్ జూనియర్స్ టెక్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: నవంబరు 22
అర్హతలు: డిజిటల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
internshala.com/i/612a8f

హైదరాబాద్‌లో

యూఐ/యూఎక్స్ డిజైన్
సంస్థ: జియలింక్ వర్క్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: నవంబరు 20
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, కలర్ థియరీ ఫర్ డిజైనర్స్, ఫిగ్మా, యూఐ/యూఎక్స్ డిజైన్, యూజర్ ఇంటర్‌ఫేస్ డెవలప్‌మెంట్, వైర్‌ఫ్రేమింగ్ నైపుణ్యాలు
internshala.com/i/083c86

మీడియా అండ్ పీఆర్
సంస్థ: కనెక్షన్స్ ఐమేగ్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: నవంబరు 21
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/95f3ae

కంటెంట్ రైటింగ్
సంస్థ: కోడెఫ్ట్ డిజిటల్
స్టైపెండ్: నెలకు రూ.15,000-20,000
దరఖాస్తు గడువు: నవంబరు 21
అర్హతలు: కంటెంట్ మార్కెటింగ్, కంటెంట్ రైటింగ్, క్రియేటివ్ రైటింగ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/7f1a6d

టెలికాలింగ్
సంస్థ: డైరెడ్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీసెస్
స్టైపెండ్: నెలకు రూ.5,000-20,000
దరఖాస్తు గడువు: నవంబరు 20
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
internshala.com/i/44726c

తాజా ఇంటర్న్‌షిప్‌లు

ట్రైనర్ (హెచ్‌టీఎంఎల్, సీఎస్ఎస్, జేఎస్, బూట్‌స్ట్రాప్)
సంస్థ: సింపుల్ ఎంటర్‌ప్రైజెస్
స్టైపెండ్: నెలకు రూ.1,000
దరఖాస్తు గడువు: నవంబరు 23
అర్హతలు: బూట్‌స్ట్రాప్, సీఎస్ఎస్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, హెచ్‌టీఎంఎల్, జావాస్క్రిప్ట్, ఎంఎస్-ఆఫీస్ నైపుణ్యాలు
internshala.com/i/3a588f

సోషల్ మీడియా మార్కెటింగ్
సంస్థ: కాజ్‌బి మార్కెటింగ్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: నవంబరు 23
అర్హతలు: కేన్వా, క్రియేటివ్ రైటింగ్, ఈమెయిల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, ఫేస్‌బుక్ యాడ్స్ నైపుణ్యాలు
internshala.com/i/c20eac

ఫిల్మ్ ప్రొడక్షన్
సంస్థ: రెల్మ్ స్టూడియోస్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: నవంబరు 21
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, ఫొటోగ్రఫీ, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
internshala.com/i/d9d1f2

మార్కెటింగ్
సంస్థ: అర్‌టెమ్ అకాడెమీ
స్టైపెండ్: నెలకు రూ.12,000
దరఖాస్తు గడువు: నవంబరు 17
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, ఎంఎస్-ఆఫీస్, సేల్స్ పిచ్ నైపుణ్యాలు
internshala.com/i/a14774

ఎడ్యుకేషనల్ వీడియో క్రియేషన్
సంస్థ: ఎస్ఆర్ ఎడ్యు టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.15,000-20,000
దరఖాస్తు గడువు: నవంబరు 22
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటంలో నైపుణ్యం
internshala.com/i/ab9856

ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్
సంస్థ: ఫ్యూచర్ స్కిల్స్
స్టైపెండ్: నెలకు రూ.18,000
దరఖాస్తు గడువు: నవంబరు 21
అర్హతలు: ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ నైపుణ్యం
internshala.com/i/765354

రిజల్
I. వీడియో ఎడిటింగ్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: నవంబరు 21
అర్హతలు: వీడియో ఎడిటింగ్ నైపుణ్యం
internshala.com/i/c65142

2. టెలికాలింగ్
స్టైపెండ్: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: నవంబరు 21
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, మార్కెటింగ్, ఎంఎస్-ఎక్సెల్, యూట్యూడ్ యాడ్స్ నైపుణ్యాలు
internshala.com/i/8db44c

Q&A

షార్ట్‌టర్మ్ కోర్సులు ఏమున్నాయి?

మెకానికల్ ఇంజినీరింగ్ చదివి ఉద్యోగం చేస్తున్నాను. పనిచేస్తూనే చదువుకునేలా షార్ట్‌టర్మ్ కోర్సులున్నాయా? - ఇబ్రహీం



మీరు మెకానికల్ ఇంజినీరింగ్ చదివి ఉద్యోగం చేస్తున్నానన్నారు కానీ, ఎలాంటి ఉద్యోగమో, ఏ సంస్థలో చేస్తున్నారో చెప్పలేదు. ఒకవేళ మీరు అదే సంస్థలో ఉద్యోగం కొనసాగించాలంటే ఆ ఉద్యోగానికీ, సంస్థకూ ఉపయోగపడే కోర్సులు చేస్తే మంచి భవిష్యత్తు ఉంటుంది. అలాకాకుండా మీకు ఉద్యోగం మారాలన్న ఆసక్తి ఉంటే, ఎలాంటి ఉద్యోగానికి మారాలనుకొంటున్నారనే అంశంపై మీరు చేయాల్సిన షార్ట్ టర్మ్ కోర్సులు ఆధారపడి ఉంటాయి. సాధారణంగా మెకానికల్ ఇంజినీరింగ్ చదివినవారు ఆటో క్యాడ్, మాన్యుఫాక్చరింగ్, రోబోటిక్స్, టూల్ డిజైన్, మెకట్రానిక్స్, నానో టెక్నాలజీ, త్రీ డీ ప్రింటింగ్, మెషినింగ్, మిల్లింగ్, టర్నింగ్, ప్రొడక్ట్ డిజైన్ అండ్ అనాలిసిస్ లాంటి కోర్సులు చేయొచ్చు. మీకు డేటా సైన్స్ రంగంలోకి వెళ్ళే ఆసక్తి ఉంటే, అడ్వాన్స్‌డ్ ఎక్సెల్, ఆర్ ప్రోగ్రామింగ్, ఫైతాన్, మెషిన్ లెర్నింగ్, డేటా విజువలైజేషన్ లాంటి కోర్సులు చేయాలి. పైన చెప్పిన వాటిలో మీ కెరియర్‌కు ఉపయోగపడేవాటిని చేసే ప్రయత్నం చేయండి.

- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

గుర్తిస్తున్నారా... మీలోని సామర్థ్యాలను?

కొత్త విషయాలు నేర్చుకోవడానికి అంతగా ఆసక్తి చూపించరు. సందేహాలు తీర్చుకోవడానికీ సంకోచిస్తారు. రిస్క్ తీసుకోవడం గురించి అసలు ఆలోచించరు. జరిగిన దాంట్లో తమ తప్పు లేకపోయినా వ్యతిరేకించరు. ఫలితాలు ప్రతికూలంగా వస్తాయనే అనుమానంతో.. చేస్తోన్న ప్రయత్నాలను మధ్యలోనే ఆపేస్తారు. నిరాశా నిస్పృహలతో ఎప్పుడూ నిరుత్సాహంగా ఉంటారు. ఈ లక్షణాలున్నవారు వాటిని గమనించుకుని దిద్దుబాటు చర్యలు తీసుకుంటే ఉత్సాహం, ఉత్తేజం సొంతమవుతాయి!

కొందరు విద్యార్థుల ప్రవర్తన ఇలాగే ఉంటుంది. ఏదైనా చిన్న పొరపాటు జరిగినా. అది తమ వల్లే జరిగిందని బాధపడిపోతుంటారు. ఇతరులతో పోల్చుకుని తామెందుకూ పనికిరామనే నిర్ణయానికి వచ్చేస్తుంటారు. సహవిద్యార్థులు, స్నేహితులతో కలిసిమెలిసి ఉండలేరు. చదువు, ఆటపాటలు, ఆరోగ్యం.. ఏ విషయంలోనూ అంతగా ఆసక్తి చూపించరు. ఇవన్నీ ఆత్మగౌరవం (సెల్ఫ్ ఎస్టీమ్) లేకపోవటం వల్ల వచ్చిపడే ఇబ్బందులు.

ఈ లక్షణాలన్నీ ఒక్కరిలోనే ఉంటాయని కాదు. వీటిలో కొన్నయినా ఉండొచ్చు. విద్యార్థి దశలోనే వీటి నుంచి బయటపడటానికి ప్రయత్నించాలి. లేదంటే ఆ తర్వాత ఉద్యోగార్థిగానైనా, ఉద్యోగిగానైనా ఇబ్బందిపడే అవకాశాలే ఎక్కువ. కాబట్టి వీటిని ఎలా అధిమించవచ్చో తెలుసుకుందాం.

- ప్రతికూల ఆలోచనలు ఎప్పుడూ ఆత్మగౌరవానికి ఆటంకంగానే నిలుస్తాయి. మనల్ని మనం తక్కువ చేసుకుంటూ ఆలోచించడం వల్ల ఎప్పటికీ ముందడుగు వేయలేం. అందుకే ముందుగా వాటిని గుర్తించి.. వాటి స్థానంలో సానుకూలంగా ఆలోచించడం మొదలుపెట్టాలి. 'నేను సరిగా చదవడంలేదు' అని పదేపదే అనుకునేకంటే.. 'నా శక్తిమేరకు ప్రయత్నిస్తున్నాను. నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి మరింత కృషిచేస్తాను' అని అనుకోవాలి. ఆ కృషి సాగించాలి.
- మనల్ని మనం ఎప్పుడూ నిర్లక్ష్యం చేసుకోకూడదు. చదువుకోవడం, తీసుకునే ఆహారం, వస్త్ర ధారణ.. ఇలా అన్ని విషయాల్లోనూ తగిన శ్రద్ధ తీసుకోవాలి.
- కొంతమంది రుచిగా ఉండే ఆహారాన్ని మాత్రమే తీసుకోవడానికి ఇష్టపడతారు. అలాకాకుండా పోషకాహారానికి ప్రాధాన్యం ఇవ్వాలి.
- నిత్యం వ్యాయామాలు చేయడం, తగినంత నిద్రపోవడం వల్ల రోజువారీ పనులను చురుగ్గా పూర్తిచేయగలుగుతాం.
- వార్షిక పరీక్షల్లో ఎక్కువ మార్కులు.. ప్రవేశ పర